## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి సంఖ్య : 82

# మన ఆశ్రయ దుర్గము

(our Place of Refuge-82)

"అక్కడ నీవత్తిడిని విడిచి పెడతావు కీర్తన 27:5-6 ఆపత్కాలమున ఆయన తన పర్ణశాలలో దాచును.తన గుడారపు మాటున నన్ను దాచును, ఆశ్రయ దుర్గము మీద ఆయన నన్ను ఎక్కించును………"

ఇప్పుడు,నీవు మంచిని చేయగోరినట్లైతే,అక్కడ నీకు ఒక ఆశ్రయపురము వున్నదని చెప్పుటకు నేను ఎంతో సంతోషించుచున్నాను,అది యేసుక్రీస్తుయై యున్నాడు.నీవు తప్పు చేయుటకు ఇష్టపడకపోయినట్లైతే,మరియు శత్రువు నీ వెనుక పడినట్లైతే ఒక తప్పించుకొనే మార్గము అక్కడ యున్నది.మరియు ఆ తప్పించుకొను మార్గము యేసుక్రీస్తుయై యున్నాడు.అక్కడ ఒక స్థలమున్నది. మరియు నీవు అక్కడకు వచ్చి,ఆ ఆవిరిని బయటకు విడిచి పెట్టుము కాని నీవు పాపమునుచేయుటను ప్రేమించినట్లైతే,మరియు దేవుడు నీకు అవసరము లేనట్లైతే అప్పుడు శత్రువు ఎక్కడో నిన్ను తరిమి పట్టుకొంటాడు.నీవు క్రీస్తు లోనికి రాలేవు, కారణమేమనగా నీకు ఇష్టములేదు.

ఇప్పుడు,పాత నిబంధనలో ఎక్కడో అనుకొనని ఇబ్బంది సంభవించింది, దేవుడు దానిని చూస్తున్నాడు,కాబట్టి,నీవు నిర్దోషివై యున్నట్లైతే,దోషివి కానట్లైతే, దేవుడు నీ కొరకు(ఒక మార్గమును సిద్ధము చేస్తాడు. ఇప్పుడు,ఒక మనిషి ఉద్దేశ్య పూర్వకముగా ఆలోచించి,మరొక మనిషిని చంపినట్లైతే,అతడు తప్పిపోయాడు. అతడు ఈ స్థలములోనికి రాలేడు.



కాని అతడు దానిని అనుకోకుండా చేసినట్లైతే దానిని చేయుట అతని భావము కానట్లైతే, అప్పుడు అక్కడ ఒక ఆశ్రయపురమున్నది. ఒకటి రామోతు-గిలాదు (సంఖ్యా 35:1-28)యెహోషువ ఈ ఆశ్రయ పురములను ఉంచియున్నాడు(యెహోషువ 20:1-9) ఇప్పుడు ప్రజలు ఈ ఆశ్రయపురము లోనికివస్తారు.అను కోకుండా అతడు ఏదైనా తప్పు చేసినట్లైతే, అది చేయుట అతని భావము కాదు.అప్పుడు అతడు ఆశ్రయ పురమునొద్దకు. వచ్చి, గవిని నొద్దకువస్తాడు.అతడు అక్కడకు ఎందుకు వస్తున్నాడో, వచ్చుటలో అతని యొక్క ఉద్దేశ్యమేమిటో,ఆకావలివాడు.అతనిని అడుగుతాడు.అప్పుడు అతని వ్యాజ్యము వాదించబడుతుంది.మరియు గవిని వద్ద,అతని యొక్క వ్యాజ్యము వాదించ బడినపుడు,మరియు ఆ మనిషి నిర్దోషిగా కనబడినపుడు,అతడు దానిని బుద్ధి పూర్వకముగా చేయలేదు,అప్పుడు ఆ మనిషి,ఆశ్రయపురములోనికి తీసుకోన బడతాడు.అప్పుడు ఆ శత్రువు అతనిని పట్టుకొనలేడు.. ఒక వేళ అతడు అబద్ధమాడి,తప్పుచేసి ఆశ్రయపురములోనికి వచ్చినట్లైతే,అతడు బలి పీఠపు కొమ్ములను పట్టుకొన్నప్పటికి, అతని శత్రువు ఆ బలిపీఠము నుండి అతనిని ఈడ్చుకొని వెళ్ళి,అతనిని చంపే హక్కును కలిగి యున్నాడు.కారణమేమనగా అతడు దోషి,అతడు ముందుగానే నిర్ణయించి ఆ పని చేశాడు,(తెత దారుడు), కాబట్టి అతడు శిక్షించబడవలెను.(ద్వితీ 19:4-12). ఇప్పుడు,అక్కడ దానితో ఒకటి వెళ్ళియున్నది.

తరమబడుటను బట్టి ఆ మనిషి  ఉద్రిక్తతలో యున్నాడు,అయ్యో! బహుశ ఒక పన్నెండు మంది అతని వెనకపడ్డారు. ఎక్కడో ప్రతిబండ యొద్ద,ప్రతికొండ యొద్ద.ప్రతి పొదయొద్ద శత్రువు,ఎవరో అతనిని చంపుటకు “సిద్ధముగా యున్నారు.(తె॥త॥ దారుడు). అతడు ఉద్రిక్తతలో ఉన్నాడు. అప్పుడు అతడు ఒక్కసారి ఆ పట్టణములో ప్రవేశించగానే, అతడు తన వత్తిడిని  విడిచి పెట్టగలడు అతడు సురక్షితముగా ఉన్నాడు. కారణ మేమనగా అతని కొరకు ఒక స్థలము,అక్కడ సిద్ధపర్చబడింది,అనిర్దోషమైన మనిషి చంపబడకుండా,అది అతనికి దేవుడు సిద్ధపర్చిన మార్గమై యున్నదో, అతడు అనుకోకుండా చేసిన కారణమును బట్టి,అతడు మినహాయింపు పొందగలడు! మంచిది,ఇప్పుడు అది చేయుట అతని ఉద్దేశ్యమైతే,అతడు ఆ పరిస్థితులకు నిలబడ వలసియున్నది,కాని అతడు బుద్ధిపూర్వకముగా చేసినట్లైతే,అప్పుడతనికి అవకాశములేదు. అక్కడ ఈ దినమున రెండు వర్గముల ప్రజలున్నారు. ఇప్పుడు చేయుచున్న ఈ పనులను, నిజముగా చేయకూడదు, అనే స్త్రీ పురుషులు ప్రపంచములో యున్నారు. అక్కడ ఈ రోజున ప్రపంచములో పాపము చేయుటకు ఇష్టత లేని స్త్రీ పురుషులున్నారు వారిని బట్టి నేను చింతిస్తాను. ఏ తప్పు చేయుట వారికి ఇష్టములేదు, కాని వారు దానిని చేస్తారు.వారు దానిలోనికి నెట్టబడ్డారు, సరియైన దానిని చేయు వ్యక్తి కొరకు అక్కడ ఒక స్థలమున్నది. వత్తిడిని విడిచి పెట్టేస్థలము అక్కడ యున్నది.అది సత్యము. కాని అక్కడ కొందరు దానిని లెక్క చెయ్యరు.



పాతనిబంధనలో,ఒక మనిషి లోనికి వచ్చినపుడు,మొదటగా అతడు, తన స్వచ్ఛంద నిర్ణయము సమ్మతితో లోనికి రావాలి.మరియు ఆ మార్గములోనే నీవు క్రీస్తులోనికి రావలసి యున్నది.మరొక సంగతి,నీవు ఇక్కడ యుండగా,నీవు తప్పక తృప్తి చెందినవాడవై యుండాలి. ప్రతిరోజు నీవు అక్కడ చుట్టు వ్రేలాడుచు ఏడుస్తూ, “నేను ఇక్కడనుండి బయటకు వెళ్ళిపోవాలి;అనుకొంటూ ఉండకూడదు అలాగుంటే అప్పుడు వారు నిన్ను బయటకు పంపుతారు. నీవు తప్పక ఆపట్టణములో, ఇష్ట పూర్వకముగా బసచేయువాడవై యుండాలి. నీవు క్రీస్తులోనికి వచ్చినపుడు,నీవు లోకమువైపు తిరిగి చూడలేవు.బైబిలు చెప్పింది,“నాగటి మీద చెయ్యివేసి, వెనక్కు చూచువాడు నాకు పాత్రుడు కాడు.”(లుకా 9:2)అక్కడే అనేక మంది క్రైస్తవులుగా, పిలుచుకునేవారు పాటు చేస్తారు.చూడుడి,వారు దున్నబోవుచున్న వారివలె వారు నటిస్తారు, కాని ఒక చిన్న విషయము రాగానే,వారు దానిని బట్టి పేలిపోతారు.. ప్రజలు దానికొరకు పిలవబడకుండా మరొకరి పరిచర్యను అనుకరించుటకు ప్రయత్నము చేస్తారు.చివరగా అది పేలిపోతుంది. నీవు తప్పక దేవుని చేత నిర్ధారించబడిన వ్యక్తివై యుండాలి. అది తప్పక దేవుడుగా వుండాలి, ఏదో కరచాలనము కాదు, ఏదో నీ భావావేశాల కథకాదు, కాని అది యేసుక్రీస్తు ద్వారా దేవుడు నీకొరకు ఏమి చేశాడో, దానిపై నీ విశ్వాసము మీద, చిందించబడిన క్రీస్తురక్తము అనే, అధారముపై అది వచ్చుచున్నది. అలాగు కానియెడల నీవు ఎక్కడో పేలిపోబోవుచున్నావు.ఎవరో నీ బొటన వ్రేళ్ళ మీద అడుగువేస్తారు. నీవు దూరముగా వెళ్ళిపోతావు, చూడు, ఎల్ల వేళలా ఒత్తిడి కలుగుచున్నది. మరియు వెంటనే అది పేలిపోతుంది. ఆ మనిషి తప్పక ఆ ఆశ్రయములో నివసించుటకు ఇష్టపడవలెను.అతడు ఫిర్యాదు చేసన్తా బయటకు వెళ్ళలేదు.అతడు తప్పక లోపల నివశించుటకు ఇష్టపడాలి,

దానిని గూర్చిఏ ఫిర్యాదుచేయరాదు. బయట అతడు చనిపోతాడు; లోపల అతడు సురక్షితముగా వుంటాడు. మంచిది. నీవు ఒక క్రైస్తవుడవు కాకపోయినట్లైతే ఇక్కడ ప్రజలకు నేను ఒకదానిని చెప్పగోరుదును. ఈ ఆశ్రయపురమునకు లోనికి, ముప్పయి సంవత్సరముల క్రితము నేను వచ్చాను, నేను ఎన్నడూ బయటకు వెళ్ళుటకు ఇష్టపడ లేదు. ఓ, నేను క్రీస్తులోనికి వచ్చియున్నాను. నేను కోరుకొనిన సమస్తము ఇక్కడ యున్నది. బయటకు వెళ్ళుట నాకు "ఇష్టము లేదు. నేను ప్రతిరోజు ప్రార్ధిస్తాను, "ఓ, దేవా, నేను ఇక్కడ ఎంతో సంతోషముగా యున్నాను. నన్ను ఇక్కడ యుండ నివ్వండి" బయటకు వెళ్ళుట నాకు ఎన్నడూ ఇష్టము లేదు, ఆయిన నన్ను ఎన్నడూ విడువడని నాకు తెలుసు. ఆయన నిన్నును విడువడని నాకు తెలుసు వత్తిడి ఎక్కువ అయినప్పుడు, అప్పుడు ఆయనే మన ఒత్తిడిని భరించు వ్యక్తి కాబట్టి దానిని గూర్చి మనము చింతపడనవసరము లేదు.. నీవు అంతా ఒత్తిడితో నిండిపోయినట్లైతే మరియు నీవు ఎటు వెళ్ళుచున్నావో తెలియక పోయనట్లైతే, మరియు మరణించిన తరువాత ఏమి సంభవించ బోవుచున్నది. మరియు నీవు ఒక రోజు చనిపోవబోవుచున్నావని ఎరిగినట్లైతే నీవు దానిని తప్పక చేయాలి. అప్పుడు ఆశ్రయమైన క్రీస్తులోనికి వచ్చి, వత్తిడిని విడిచిపెట్టుము. ఒక సారి దానినంత పరిష్కరించుకొనుము. ఏమిసంభవించి నప్పటికి లెక్కకాదు క్రీస్తే మన ఆశ్రయము. మరియు మనము ఆయనలోనికి వచ్చినపుడు మనము ఒత్తిడిని విడిచిపెట్టగలము. వాటిని గూర్చి నీవు చింతించుట మానగలవు.



బాగుంది, నేను చనిపోయినట్లైతే, నాకు ఏమి సంభవిస్తుంది? పిల్లలకు ఏమి సంభవిస్తుంది? నా భర్తకు ఏమి సంభవిస్తుంది? పిల్లలకు ఏమి సంభవిస్తుంది? సరిగ్గా క్రీస్తులోనికి రమ్ము, మరియు ఒత్తిడిని విడిచి పెట్టుము. ఆయన మనకు సమస్తమును ఇచ్చియున్నాడు (1కొరింథీ 3:23) క్రీస్తు ద్వారా అన్నియు మనవే, కాబట్టి నీవు దానిని చేయగలిగే ఒకే మార్గము, ఒత్తిడిని విడిచిపెట్టుము. ఎవరో నీకు ఒక పదిలక్షలు డాలర్లు ఇస్తారు; అది నీలో వత్తిడిని కలిగిస్తుంది నీవు ఒక సంఘములో చేరతావు, మరియు అది ఇంకను వత్తిడిని పైకి కలిగిస్తుంది కారణము బాప్టిష్టు వారు తప్పుయై యున్నారని, మెథడిస్టు వారు నీకు చెపుతారు. మరియు బాప్టిష్టు వారంటారు. వారు తప్పు మరియు మేము రైటు అని అంటారు కాబట్టి అది ఎక్కువ వత్తిడిని కలిగిస్తుంది. కారణము నీవు ఎక్కడ నిలబడి యున్నావో నీకు తెలియదు. కాని నీవు నీవు ఎన్నడైన క్రీస్తులోనికి వచ్చినట్లైతె నీవు వత్తిడిని విడిచి పెట్టగలవు. అప్పుడు అది అంతయూ సమాప్తమైనది; దానిని సరిగ్గా పరిష్కరించియున్నది. అది దేవుడు సిద్ధపర్చిన సురక్షితమైన స్థలము. అక్కడ దేవుడన్నాడు.. "యెహోవా నామము బలమైన దుర్గము నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును"..

వ్యాధి సమయములో, వ్యాధినిన్ను తాకినప్పుడు, వైధ్యుడు ఇలా అన్నాడు, "దానిని గూర్చి నేను చేసేది ఏమియు లేదు". వత్తిడిని కలిగించుకో వద్దు. వత్తిడిని విడిచి పెట్టుము. నీ యెక్క సంఘకాపరిని పిలువుము, ఆయనను నీకు నూనె రాసి ప్రార్ధన చేయనిమ్ము; విశ్వాససహితమైన ప్రార్ధన రోగిని స్వస్థపర్చును(యాకోబు 5:14-15) వత్తిడిని విడిచి పెట్టుము! ఆయన మన ఆశ్రయమైయున్నాడు. నీవు ఆశ్రయపురములోయుండగా, పురములో యున్న దేనికైనను నీవు హక్కును కలిగియున్నావు.

మరియు క్రీస్తే మన ఆశ్రయపురము, మరియు నీకు కావలసిన సమస్తము, ఆయనలో యున్నది. ఆమేన్!

వ్యాధితో యుండగా ఒత్తిడిని కలుగ నివ్వవద్దు నీ వత్తిడిని విడిచి పెట్టుము. నీవంటావు,బాగుంది, 'బ్రెన్‌హాం సోదరుడా, నాకు ఆశ్చర్యముగా యుంది", నీవు ఆశ్చర్యపడవద్దు! ఆమేన్! ఆశ్రయపురములో ఆయన చింతనంతా తీసుకోని యున్నాడు. కాబట్టి నీవు దానిని కలిగియుండవలసిన పనిలేదు, మీ చింతయా వత్తూ ఆయన మీద వేయుడి" (1పేతురు5:7) నీ చింతలను గూర్చి కలవరపడవద్దు; అది ఆయన పనియై యున్నది. కొన్ని సంవత్సరముల క్రితము పదిసెంట్ల స్టోరులో నేను ఒక స్త్రీని కలుసుకొన్నాను. ఆమెకు దరిదాపుగా ఆరవై సంవత్సరాలుంటాయి,కాని ముప్పయి ఇబ్బందులన్నిటి పట్ల శ్రద్ధవహిస్తానని, అయననాకు వాగ్ధానము. చేశాడు. మరియు అన్నది, దానిని చేయుటకు ఆయన తగినంత పెద్దవాడు కానట్టైతే, దానిని చేయుటకు నేను తగినంత పెద్ద దానను కాదు; కాబట్టి నేను దానిని గూర్చి చింతించుటలో ఉపయోగము ఏమిటి? నీచింతలను ఆయన పై యుంచుము. కాబట్టి దేనిని గూర్చి మీరు కలతపడుచున్నారు?(1 కొరింథీ 7:32) బాగుంది, నీవంటావు, నేను ఎలాదానిని చేస్తాను? కేవలము అయన వాగ్దానమును నమ్ముము. ఆయన దానిని చేస్తానని వాగ్దానము చేశాడు. నీ మరణ సమయములో మరణదూత నీ గదిలోనికి వచ్చినపుడు...

ఓ నేను ఉద్రిక్తుడనవుతాను. ఓ వద్దు! నీవు ఆశ్రయపురములో యున్నావు. నీవు చనిపోవు చున్నావని నీకు తెలుసు, నీవు తప్పక ఏదో మార్గము వెళ్ళిపోవాలి. కాబట్టి సరిగ్గా ఆశ్రయపురములోనికి రమ్ము సురక్షితముగా వుండండి. అది నిజము! నీవు ఆశ్రయపురములో యున్నంత కాలము క్షేమముగా వుంటావు.



నీవు గుర్తుంచుకో ఆయన నీకొరకు చనిపోయాడు. ఆయన నీపట్ల శ్రద్ధ వహించును. ఇప్పుడు, మనము ఒకసారి చూద్దాము. నీవంటావు, బ్రెన్‌హాం సోదరుడా, నీ భావము మరణదూత తలుపు తట్టుచుండగా, నీవు ఇంకా ఒత్తిడికి గురికావద్దు?.. వద్దు.. రవ్వంత వద్దు. "బాగుంది, నీవు ఎలాగు దానిని చేస్తావు?'' ఆశ్రయపురములోనికి రమ్ము.అది ''అంతే బాగుంది, నీవంటావు.

మంచిది, ఇప్పుడు ఒక నిమిషము అగుము. ఐగుప్తులో యున్న ఇశ్రాయేలును తీసుకొందాము. దేవుడు అన్నాడు. ఒక సమయము రాబోవుచున్నది. ఆ గొప్ప పస్కా రాత్రి నేను దేశము గుండా మరణదూతను పంపబోవుచున్నాను, అక్కడ ద్వారము మీద రక్తము ఉంటేనే తప్ప కుటుంబములలో ప్రతి జ్యేష్ఠుని నేను చంపబోవుచున్నాను. ఇప్పుడు, ఇక్కడ ఇశ్రాయేలు పిల్లలు వున్నారు,వాగ్దాన భూమికి వెళ్ళు చున్న ఒక వాగ్దాన ప్రజలు. అది పస్కారాత్రి. మరణదూత దేశములో యున్నది. అది వీధిగుండా క్రిందికి వస్తూ అరుచుటను మనము వింటాము. మనము బయటకు చూస్తాము. ఆ పెద్ద నల్లటి రెక్కలు వీధిగుండా, ఆడిస్తూ క్రిందికి వచ్చుచున్నది. ఇశ్రాయేలీయులంతా ఉద్రేకపడ్డారని నీవు అనుకొంటావా? లేదండి. మరణము ద్వారము దగ్గర పొంచి యున్నది. ఆ చిన్న కుర్రవాడు కిటికీగుండా బయటకు చూశాడు. అతడే ఇంటిలో పెద్దవాడైయున్నాడు. అతడు. ఆ పెద్ద నల్లటి దూతను చూస్తు అన్నాడు. నాన్న "నీవు నన్ను ప్రేమిస్తున్నావా? "నిశ్చయముగా, కుమారుడా, నేను నిన్ను ప్రేమిస్తున్నా" మంచిది, నాన్న నేను నీయొక్క జేష్ఠకుమారుని కానా? ''అవును, నీవు జేష్ఠకుమారుడవు.''

"నాన్న, అక్కడ చూడు ఆ దూత ఆ చిన్నబిడ్డను చంపేశాడు, అతడు నాకు తెలుసు. నేను అతనితో ఆడుకొన్నాను. నాన్న, మరణదూత మన ఇంటివైపు వస్తున్నాడు". 4

అయితే, కుమారుడా, ఆ ద్వారము పై నీవు చూస్తావా?? హల్లెలూయ! నాన్న, అతడు నన్ను చంపుతాడా? లేదు, కుమారుడా, అతడు నిన్ను చంపలేడు ఎందుచేత? అది ఆయన వాగ్దానమైయున్నది. నేను ఆ రక్తమును చూసినపుడు నేను మిమ్మును దాటిపోయెదను. కుమారుడా, వెళ్ళి నీ ఆటవస్తువులను తీసుకొని ఆడుకొనుట ప్రారంభించుము. నీవు భయపడవలసిన పనిలేదు. మనము దేవుని యొక్క ఆశ్రయపురములో యున్నాము. ఆందోళనను విడిచిపెట్టుము.

ఇశ్రాయేలు వారు చక్కగా వెనుక ఆనుకొని బైబిలు చదువుచున్నారు, మిగిలిన వారందరూ అరుస్తూ, వత్తిడిలో యుండగా; ఇశ్రాయేలు ప్రజలు విశ్రాంతి తీసుకొన్నారు. ఎందుచేత? మరణము తిన్నగా ద్వారము నొద్దయున్నది. అయినా, అది ఏ భేధము చేస్తుంది.'అది వారిని గాయపర్చలేదు.(నిర్గమ 12:1-36). కాబట్టి మరణము, తలుపు దగ్గరకు వచ్చినపుడు, దేవునికి మహిమ, హృదయ ద్వారబంధము మీద, దేవుడు కోరిన రక్తము ఉంచబడి యున్నంత వరకు,

అది ఏ భేధము చేస్తుంది? అది నన్ను చికాకు పరచలేదు. వైద్యుడు రేపు నీవు చనిపోవుచున్నావని అన్నాడు. అది ఏ భేధము చేస్తుంది? రక్తము ద్వారబంధము మీద యున్నది, ఎలాగైనా, నీవు తప్పక చనిపోవాలి. అయితే రక్తము అన్వయించ బడి యున్నట్లైతే, కలుగబోయే పునరుద్దానము నేను కలిగియున్నాను. అమెన్ (1కొరింథీ. 15:51-57)

ఇశ్రాయేలు నెమ్మదిగాయున్నారు. ఏవత్తిడి వారికి కలుగలేదు. కారణము మరణదూత, వారిని మొత్తలేదని వారికి తెలుసు, వారు రక్తము క్రిందయున్నారు. అది దేవుడు సిద్ధపర్చిన మార్గము (1)



ఓ, పాపియైన స్నేహితుడా, నన్ను నిన్ను హెచ్చరింపనిమ్ము రాబోవుచున్న ఉగ్రతనుండి పారిపోమ్ము! అక్కడ ఒకే ఒక దాగుచోటు యున్నది; దేవుడు ఒక ఆశ్రయపురమును ఏర్పాటు చేసినందుకు నేను సంతోషించుచున్నాను. క్రీస్తు యేసు. మనము లోనికి పరుగెత్తి క్షేమముగా యుండగలము.

Reference

(1) “Letting Off the pressure” (62-0513E), par 66-71, 82-85, 91-113

(2) “Queen of sheba” (61-0119E), par. E6

Spiritual building - stone no. 82 (NEW 2019) from the Revealed Wrood of this hour, complied by: Gerd rodewald, Friendentr. 69, D-75328 schomerg, Ger-many, www.biblebelivers.de,

Ther’s Coming one with a massge that’s strainght on the Bible, and quick work will circle the earth. THE seeds will go in newspapers, reading materal, until every predestinated seed of GOD has heard it.

(Bro. Branham in “Conduct-order-Doctrine: pg.724).daniel kattupalli

(PO) kuntamukkala, (via) mylavaram krishna Dist, AP, Pin-521 230.

Cell :9553630188 email; dkattupalli@gmail.com